సాక్షి
పశ్చిమగోదావరి

ఆదివారం । 8 । అక్టోబర్ । 2023



9న అప్రెంటీస్ మేళా


ఉండి: ఎన్నార్పీ అగ్రహారంలోని ప్రభుత్వ ఐటీఐలో సోమవారం ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్ మేళా నిర్వహించనున్నట్లు ఐటీఐ జిల్లా కన్వీనర్ వి.శ్రీనివాసరాజు తెలిపారు.



21న ప్రత్యేక లోక్ అదాలత్

సాక్షి, భీమవరం: న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో ఈనెల 21న ప్రత్యేక లోక్‌అదాలత్ నిర్వహించనున్నట్టు భీమవరం 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి. శ్రీసత్యాదేవి తెలిపారు.

శాంతి కల్యాణోత్సవం



భీమడోలు: గుండుగొలనులో పురాతన సీతారామస్వామి ఆలయంలో శనివారం స్వామివారి జన్మనక్షత్రాన్ని పురస్కరించుకుని శాంతి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో విశేష పూజలు జరిగాయి.

న్యూస్‌రీల్

9 నుంచి పారిజాతగిరిలో పవిత్రోత్సవాలు



జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నుంచి 12వ తేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్టు ఈఓ మానికల రాంబాబు తెలిపారు. ఏడాది కాలంలో నిర్వహించే కార్యక్రమాల్లో ఏమైనా తప్పిదాలు ఉంటే వాటిని ప్రక్షాళన చేసేందుకు పవిత్రోత్సవాలు నిర్వహిస్తారన్నారు. శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రధానార్చకులు నల్లూరు రవికుమారాచార్యులు పూజాదికాలు నిర్వహించారు. ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి విరాళం ఇచ్చేందుకు ఎన్ఆర్ఐ గోరుముచ్చు గోపాలరావు సుముఖత వ్యక్తం చేశారు. యాదల రాంబాబు, వరలక్ష్మి (సుబ్బమ్మపేట), గంటా శ్రీనివాసరావు, పద్మావతి (కొయ్యలగూడెం) దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు. ఆయా కార్యక్రమాలను అభివృద్ధి కమిటీ సభ్యులు రెడ్డిరంగప్రసాద్, వాసవిశాయి నగేష్ పర్యవేక్షించారు.

దసరాకు అదనపు బస్సు సర్వీసులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): దసరా ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో స్థిరపడిన జిల్లా ప్రయాణికుల సౌకర్యార్థం ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం డిపోల నుంచి హైదరాబాద్‌కు అదనపు బస్సులు తిప్పాలని నిర్ణయించినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్‌వీఆర్ వరప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నుంచి జిల్లాకు రావడానికి ఈనెల 18 నుంచి 23 వరకు మొత్తం 47 అదనపు బస్సులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఎలాంటి అదనపు చార్జీలు వసూలు చేయడం లేదని తెలిపారు. ప్రత్యేక బస్సులు హైదరాబాద్ బీహెచ్ఈఎల్ నుంచి బయలుదేరి గమ్యస్థానాలు చేరుకుంటాయని, ఏపీఎస్ ఆర్టీసీ వెబ్‌సైట్‌లో టికెట్లు బుక్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే దసరా అనంతరం ఈనెల 25 నుంచి 29వ తేదీ వరకూ తిరుగు ప్రయాణానికి కూడా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని, రానుపోను టికెట్ బుక్ చేసుకున్న వారికి 10 శాతం చొప్పున టిక్కెట్ ధరలో రాయితీ ఇస్తామని తెలిపారు.

నేడు ఇంటర్ పాస్ సర్టిఫికెట్ల పంపిణీ

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఇంటర్మీడియెట్ (2022–23)లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆదివారం పాస్ సర్టిఫికెట్లు పంపిణీ చేయనున్నట్టు ఇంటర్మీడియెట్ బోర్డు ప్రాంతీయ తనిఖీ అధికారి కె.చంద్రశేఖరబాబు ఓ ప్రకటనలో తెలిపారు. తణుకులోని వెంకటేశ్వర థియేటర్ దగ్గర ఉన్న గమిని ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని అన్ని యాజమాన్యాల జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు హాజరై పాస్ సర్టిఫికెట్లు తీసుకోవాలని కోరారు. పాస్ సర్టిఫికెట్లను ఈనెల 12వ తేదీలోపు విద్యార్థులకు లేదా వారి తల్లిదండ్రులకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు లేదా వారి తల్లిదండ్రుల నుంచి సర్టిఫికెట్లు అందినట్టు సరైన ధ్రువీకరణను తీసుకుని తమ కార్యాలయానికి మెయిల్ చేయాలని ఆదేశించారు.

ఉత్సాహంగా జాబ్‌మేళా

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, నేషనల్ కెరీర్ సర్వీసు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ, సెట్‌వెల్, ఏలూరు సంయుక్త ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ డీఎల్‌టీసీ/ఐటీఐలో జాబ్‌మేళా నిర్వహించినట్టు జిల్లా ఉపాధి కల్పనాధికారి సి.మధుభూషణరావు, సెట్‌వెల్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎండీహెచ్ మెహరాజ్ తెలిపారు. జాబ్‌మేళాలో 38 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. యంగ్ ఇండియా, మాక్స్ సెక్యూరిటీ, ఎల్ఐసీ కంపెనీల ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూలకు 105 మంది హాజరయ్యారన్నారు. యంగ్ ఇండియా కంపెనీకి 12 మంది, ఎల్ఐసీకి 9 మంది, మాక్స్ సెక్యూరిటీకి 17 మంది ఎంపికయ్యారన్నారు. కెరీర్ సర్వీస్ జిల్లా కో–ఆర్డినేటర్ జి.ప్రవీణ్‌కృష్ణ, డీఈఓ (వీజీ) వి.వరలక్ష్మి పాల్గొన్నారు.

ఇల్లు కట్టుకోకుంటే ఇబ్బందే..

- జిల్లాలో 71,283 ఇళ్ల కేటాయింపు
- పనులు ప్రారంభించని నిర్మాణాలు 1,194
- బేస్‌మెంట్ స్థాయికి దిగువలో 33,301
- చర్యలకు ఉన్నతాధికారుల ఆదేశం



తాడేపల్లిగూడెం మండలం జగన్నాథపురంలో జగనన్న ఇళ్లు

తాడేపల్లిగూడెం: పేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అర్హులందరికీ స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్నారు. కోట్ల రూపాయల విలువైన భూమిని కొనుగోలు చేసి కాలనీల పేరిట కొత్త ఊళ్లకు శ్రీకారం చుట్టారు. కాలనీల్లో తాగునీరు, రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్ వంటి మౌలిక వసతులు కల్పిస్తూ ఇంటి నిర్మాణాలకు చేయూత అందిస్తున్నారు. ఇలా అల్పాదాయ వర్గాలకు సొంతింటిని సమకూరుస్తున్నారు. మహోన్నత ఆశయంతో పేదలకు, బడుగు వర్గాలకు ఇంటి స్థలం కేటాయించి, నిర్మాణానికి ప్రభుత్వం సకాలంలో నిధులు, మెటీరియల్ వంటి వాటిని ఇస్తున్నా కొందరు గృహ నిర్మాణాలకు పూనుకోవడం లేదు. మరికొందరు బేస్‌మెంట్ స్థాయికి వచ్చి పురోగతి వైపు వెళ్లడం లేదు. ఇళ్ల కేటాయింపు ప్రక్రియ ప్రారంభించి దాదాపు రెండేళ్లు కావస్తున్నా కొందరు లబ్ధిదారులు మిన్నకుండిపోయారు. ఈ నేపథ్యంలో స్థలాలు కేటాయించి ఇల్లు కట్టుకోకుంటే వాటిని వెనక్కి తీసుకుని అర్హులకు కేటాయించేందుకు రంగం సిద్ధమవుతోంది. ఈ మేరకు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రాగా లక్ష్య సాధనలో కేటాయించిన అన్ని ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు కార్యాచరణతో అధికారులు ముందుకు సాగుతున్నారు.

జిల్లాలో 34,495 ఇళ్లు

పేదలందరికీ ఇళ్ల పథకం కింద జిల్లాలో 71,283 ఇళ్లు కేటాయించారు. వీటిలో 1,194 మంది లబ్ధిదారులు గృహనిర్మాణాలను ఏమాత్రం ప్రారంభించలేదు. అలాగే 33,301 ఇళ్లు బేస్‌మెంట్ స్థాయికి దిగువన ఉన్నాయి. ఈ మొత్తం 34,495 ఇంటి నిర్మాణాలను వేగవంతం చేసే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం క్షేత్రస్థాయి అధికారులకు ప్రత్యేక కార్యదర్శి ద్వారా ఆదేశాలను ఇచ్చింది. వెంటనే వీటి ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించి, పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నది ఆదేశాల సారాంశం. లేఅవుట్లలో నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులకు పట్టాలు రద్దు చేయాలని, ఎవరైనా బేస్‌మెంట్ దశ నుంచి తదుపరి నిర్మాణం చేయకూడదనుకుంటే వారి పట్టా కూడా రద్దు చేయడంతో పాటు అర్హులైన నిరు పేదలకు స్థలం కేటాయించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారు. అలాగే బేస్‌మెంట్ దశకు తీసుకువచ్చిన తర్వాత నిర్మాణాన్ని నిలిపివేసిన లబ్ధిదారుల నుంచి బేస్‌మెంట్ కోసం ప్రభుత్వం చెల్లించిన మొత్తాన్ని సైతం రాబట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

గృహ నిర్మాణం పూర్తి చేయాల్సిందే..

పేదలందరికీ ఇళ్ల పథకంలో అర్హులకు కేటాయించిన ఇళ్లను సకాలంలో పూర్తి చేయాల్సిందే. స్థలం కేటాయించినా జిల్లాలో ఇంకా 1,194 మంది ఇంటి నిర్మాణాలు ప్రారంభించలేదు. 33,301 ఇళ్లు బేస్‌మెంట్ స్థాయికి దిగువన (బిలో బేస్‌మెంట్ లెవిల్) ఉన్నాయి. ఇవి పూర్తికాని పక్షంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టాలు వెనక్కి తీసుకొని, స్థలాలు తీసుకోని అర్హులైన వారికి ఇస్తారు. ఆయా ఇబ్బందులను పరిష్కరించుకోవాలంటే అర్హులందరూ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాల్సిందే.

– వేణుగోపాల్, హౌసింగ్ ఇన్‌చార్జి ఈఈ

జిల్లాలో ఇలా..

మండలం	ఇళ్ల కేటాయింపు	పనులు ప్రారంభం కానివి	పునాది స్థాయి దిగువన..
తణుకు	4,174	19	2,193
తణుకు అర్బన్	6,118	19	4,783
పెనుగొండ	3,528	53	1,797
తాడేపల్లిగూడెం అర్బన్	3,547	133	1,508
నరసాపురం అర్బన్	4,841	15	3,995
మొగల్తూరు	2,202	31	467
భీమవరం	1,691	117	421
ఆకివీడు	2,278	07	1,151
ఉండి	2,889	32	1,162
ఆకివీడు (ఎన్‌పీ)	1,342	08	680
పెనుమంట్ర	3,350	10	1,292
ఇరగవరం	2,563	30	945
కాళ్ల	1,040	09	75
పోడూరు	2,832	37	8,71
పాలకోడేరు	2,380	10	1,046
భీమవరం అర్బన్	3,266	98	2,228
యలమంచిలి	2,914	131	1,016
వీరవాసరం	1,548	59	463
పెంటపాడు	2,283	14	452
గణపవరం	1,663	87	380
అత్తిలి	2,478	118	1,198
నరసాపురం	2,984	24	1,560
తాడేపల్లిగూడెం	3,062	35	524
ఆచంట	2,508	55	918
పాలకొల్లు	1,298	11	161
పాలకొల్లు అర్బన్	2,503	32	2,010

తీర ప్రాంత రహదారులకు

మహర్దశ

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు




ఆర్‌అండ్‌బీ అధికారులతో సమీక్షిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: నరసాపురం నియోజకవర్గంలో పలు కీలక రహదారుల అభివృద్ధికి సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తయ్యింది. శనివారం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తన కార్యాలయంలో ఆర్‌అండ్‌బీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. టెండర్లు పూర్తయిన పనులను వెంటనే మొదలు పెట్టి పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగల్తూరు మండలం ముత్యాలపల్లి నుంచి మోళ్లపర్రు వరకు రహదారిని రూ.28 కోట్లతో, నరసాపురం నుంచి కరింశెట్టిపాలెం వెళ్లే రోడ్డును రూ.3 కోట్లతో, లంకలకోడేరు నుంచి కొప్పర్రు వెళ్లే రోడ్డును రూ.2.70 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ మూడు ప్రధాన రహదారుల అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయ్యిందని చెప్పారు. పనుల్లో జాప్యం లేకుండా వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పనులను నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యతా లోపాలు లేకుండా చూడాలన్నారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు తనకు నివేదిక ఇవ్వాలన్నారు. ఆర్‌అండ్‌బీ శాఖ ఎస్ఈ బి.లోకేశ్వరరావు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ కరుణతో సుభిక్షం

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్: గ్రామ దేవత ముత్యాలమ్మ వారి కరుణాకటాక్షాలతో అంతా సుభిక్షంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ముత్యాలమ్మ దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15 నుంచి 23 వరకు శరన్నవరాత్ర మహోత్సవాల్లో ప్రజలంతా అమ్మవారిని దర్శించుకుని, ఆమె కృపకు పాత్రులు కావాలని కోరారు. దసరా ఉత్సవాల్లో అమ్మవారికి వెండి చీరను అలంకరిస్తామన్నారు. సీజీఎఫ్ నిధులు రూ.కోటితో ముత్యాలమ్మ ఆలయంలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నిత్యాన్నదాన భవనం, డార్మెటరీ, ప్రహరీ గోడ వంటి పనులు జరుగుతున్నాయన్నారు. దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ మాకా బాలాజీ ప్రత్యేక కృషితో దాతల నుంచి సుమారు రూ.2 కోట్ల విరాళాలు సేకరించి ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మాకా బాలాజీ, మాజీ చైర్మన్ మాకా శేషగిరిరావు, ఆలయ ఈఓ పి.హరేరాంప్రసాద్ డిప్యూటీ సీఎం కొట్టును ఘనంగా సత్కరించారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు గుండుబోగుల నాగు, సీజీఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, మాజీ జెడ్పీటీసీ ముప్పిడి సంపత్‌కుమార్, దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులు సత్తి నాగేశ్వరరావు, రేలంగి శ్రీనివాసరావు, పసుమర్తి వెంకటరమణ, బురిడి పెద్దిరాజు, చిటికెన నాగమణి, సానాబత్తుల కుంకుళ్లమ్మ, పెదతాడేపల్లి సొసైటీ చైర్మన్ పరిమి తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై వ్యక్తిగత దూషణలు సహించం

జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

ఏలూరు(మెట్రో): తెలుగుదేశం పార్టీ నాయకుడు, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధి శాఖ మంత్రి రోజాపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ఖండించారు. శనివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహిళా మంత్రికి సంబంధించి వ్యక్తిగత దూషణలకు దిగడం బండారు దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. మహిళలను ఆట వస్తువులుగా చూడటం తెలుగుదేశం పార్టీ నాయకులకు అలవాటైపోయిందన్నారు. రాజకీయాల్లో మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని, మహిళలను గౌరవించని బండారు సత్యనారాయణకి రాజకీయాల్లో కొనసాగే హక్కు లేదన్నారు. సభ్యత మరిచి ఒక మహిళను హేళనగా మాట్లాడటం మానుకోవాలన్నారు. రాజకీయాల్లో ఇప్పటికే మహిళలు తక్కువగా ఉన్నారని, వారిని గౌరవిస్తూ అవకాశాలు ఇవ్వాలి తప్ప ఇలా మాట్లాడటం సరికాదన్నారు. మహిళలపై ఇటువంటి వ్యాఖ్యలు చేస్తూ నీచ రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. రాజకీయాలను రాజకీయాలుగా చూడాలి తప్ప వ్యక్తిగత దూషణకు దిగితే వైఎస్సార్ సీపీ చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు. దెందులూరు జెడ్పీటీసీ నిట్టా నవలీలాకాంతం, పెదపాడు వైస్ ఎంపీపీ రెడ్డి స్వర్ణకుమారి, ఏలూరు నగర మహిళా కార్పొరేటర్లు పిల్లంగోళ్ల శ్రీదేవి, జిజ్జివరపు విజయనిర్మల, నున్నా స్వాతి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

బండారును కఠినంగా శిక్షించాలి



భీమవరంలో నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నాయకులు

సాక్షి, భీమవరం: రాష్ట్ర మంత్రి ఆర్కే రోజాపై టీడీపీ నాయకుడు బండారు సత్యనారాయణమూర్తి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం భీమవరం వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. టూటౌన్‌లోని పాత బస్టాండ్ సమీపంలోని పంచాయతీరాజ్ కార్యాలయం సమీపంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉమాబాల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహిళలపై చిన్నచూపు చూస్తూ, వారిని కించపరిచేలా మాట్లాడటం పరిపాటిగా మారిందన్నారు. మంత్రి రోజాపై దిగజారి మాట్లాడిన బండారుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీలో మహిళలకు ప్రత్యేక స్థానం కల్పిస్తున్నారని దీనిలో భాగంగా పదవుల్లో రిజర్వేషన్లు కల్పించారన్నారు. అలాగే ఇళ్ల స్థలాలు, పథకాలు వంటివి మహిళల పేరున ఇవ్వడంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఆదరణ పెరిగిందన్నారు. దీనిని చూసి ఓర్వలేని టీడీపీ నాయకులు మహిళలను కించపర్చేలా వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. టీడీపీ నాయకులు మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించకపోతే రానున్న రోజుల్లో మరింత గట్టిగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. బండారు మహిళా జాతికి క్షమాపణ చెప్పాలని, రాజకీయాల నుంచి ఆయన్ను బహిష్కరించాలని డిమాండ్ చేశారు. మాజీ కౌన్సిలర్లు అల్లూరి నాగవల్లి, కానుబోయిన వెంకటరమణ, వేండ్ర విజయదుర్గ, పాలవెల్లి మంగ తదితరులు పాల్గొన్నారు.

బెయిల్‌పై 39 మంది యువగళం వలంటీర్ల విడుదల

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి 39 మంది యువగళం వలంటీర్లు శనివారం బెయిల్‌పై విడుదలయ్యారు. భీమవరం, ఉంగుటూరు నియోజకవర్గాల్లో జరిగిన టీడీపీ అల్లర్లలో 39 యువగళం వలంటీర్లను గత నెల 5వ తేదీన పోలీసులు అరెస్టు చేసి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకి తరలించారు. తాజాగా వీరు విడుదలయ్యారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

ఏలూరు (టూటౌన్): బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కేకేవీ బుల్లి కృష్ణ అన్నారు. స్థానిక జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయసేవా సదన్‌లో శనివారం బాలల సంరక్షణ, న్యాయ సహాయం అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల స్నేహపూర్వక న్యాయ సేవలు, వారి రక్షణ నిమిత్తం పలు చట్టాలు ఉన్నాయని, బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాలలకు పోషణ, విద్య, ఆరోగ్యం మొదలైన సౌకర్యాలను తప్పనిసరిగా కల్పించాలని, బాల్య వివాహాలను నిరోధించాలన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు పోషక పదార్థాలు అందజేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. పశ్చిమగోదావరి జిల్లా దిశ డీఎస్పీ ఎన్.మురళీకృష్ణ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాలపై అవగాహన కల్పించుకోవాల్సిన బాధ్యత ప్రతి పోలీస్ అధికారిపై ఉందన్నారు. న్యాయవాది టి.సుబ్బారావు మాట్లాడుతూ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవడానికి కృషి చేయాలని సూచించారు. డీసీపీఓ సూర్య చక్రవేణి, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ రెబ్కారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్‌కుమార్, పాల్గొన్నారు.

10న ఏలూరులో బీసీ ప్రతినిధుల రాష్ట్ర సభ

ఏలూరు (టూటౌన్): ఏలూరులో ఈనెల 10వ తేదీన రాష్ట్ర స్థాయి బీసీ ప్రతినిధుల సమావేశం నిర్వహిస్తున్నట్లు బీసీ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ చెప్పారు. నగరంలోని ఏటిగట్టు వద్ద జిల్లా యాదవ సంఘం కార్యాలయంలో శనివారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. 10వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఫైర్‌స్టేషన్ సెంటర్‌లోని డీసీఎంఎస్ కన్వెన్షన్ హాలులో ఈ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో బీసీలకు సంబంధించిన తొమ్మిది ప్రధాన సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా జనగణనలో సమగ్ర కులగణన చేయాలని, చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా, బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు, బీసీ సబ్‌ప్లాన్, స్థానిక సంస్థలో బీసీ రిజర్వేషన్లు, ఏబీసీడీ వర్గీకరణ, కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు, బీసీలకు క్రిమీలేయర్, బీసీల అట్రాసిటీ యాక్ట్ వంటి అంశాలపై సమగ్రంగా చర్చిస్తామన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచినప్పటికీ బడుగు, బలహీన వర్గాలకు అన్ని రంగాలలో సముచిత న్యాయం జరగలేదన్నారు. బీసీలు అడుగడుగునా దగా పడటం, అవమానాలకు గురి కావటం చూస్తూనే ఉన్నామన్నారు. కులం ఆధారిత నిచ్చెన మెట్లపై అట్టడుగున పడి ఉన్న బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేసే విధంగా పాలకులు పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో జాతీయ మత్స్యకార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఘంటసాల వెంకటలక్ష్మి, యాదవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉక్కుసూరి గోపాలకృష్ణ, బీసీ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు తెంటు సూర్యనారాయణ మాట్లాడారు. సమావేశంలో వివిధ బీసీ సంఘాల నాయకులు చిదరబోయిన శ్రీనివాసరావు, మల్లిపూడి రాజు, గొర్ల రామారావు, చిట్టిబోయిన సాయిబాబు, ఆకుల గంగాధరరావు, కె.శ్రీదేవి, కోమటి రవి, ఇళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


ఏలూరు సమావేశంలో పాల్గొన్న బీసీ సంఘాల నాయకులు

● గడపగడపకు సంక్షేమం


పెంటపాడు : విప్పర్రు గ్రామంలో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో ఓ మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ


పాలకోడేరు : పాలకోడేరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఓ మహిళకు సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని వివరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

వైఎస్సార్ బీమా చెక్కు అందజేత


పాలకోడేరులో వైఎస్సార్ బీమా చెక్కు అందజేస్తున్న పీవీఎల్

పాలకోడేరు: మృతుల కుటుంబాలకు వైఎస్సార్ బీమా పథకం ఆసరాగా నిలుస్తోందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. పాలకోడేరులో గుండుబోయిన సత్యనారాయణ ఇటీవల ప్రమాదంలో మృతి చెందగా, కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలు వైఎస్సార్ బీమా పథకంలో మంజూరు చేశారు. అనంతరం మిగిలిన రూ.4.90 లక్షల చెక్కును శనివారం మృతుని భార్య కనకదుర్గకు పీవీఎల్ అందజేశారు. పీవీఎల్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే తక్కువ సమయంలో సాయం అందుతోందన్నారు. ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, కొత్తపల్లి కాశీవిశ్వనాథరాజు, సర్పంచ్ ఇంజేటి మరియమ్మ, ఉప సర్పంచ్ దెందుకూరి వెంకటరాజు, ఎంపీటీసీ సభ్యులు నాగలక్ష్మి, వెంకటలక్ష్మి, పాపా సాహెబ్, కె.సత్యనారాయణ రాజు, కృష్ణంరాజు ఉన్నారు.

రేపు హ్యాండ్‌బాల్ ఉమ్మడి జిల్లా జట్ల ఎంపిక

ఏలూరు రూరల్: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా హ్యాండ్‌బాల్ సీనియర్ మహిళలు, జూనియర్ బాలుర జట్ల ఎంపిక పోటీలను సోమవారం నిర్వహించనున్నట్లు ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వై.లక్ష్మీనారాయణ, కె.అలివేలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరులోని సురేష్ చంద్రబహుగుణ పోలీస్ స్కూల్ ఆవరణలో సాయంత్రం 3 గంటలకు ఈ ఎంపిక పోటీలు జరుగుతాయని వెల్లడించారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు కడప జిల్లాలో త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

శ్రీవారి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు


శ్రీవారి ఆలయంలో రద్దీగా ఉన్న భక్తులు

ద్వారకాతిరుమల: చినవెంకన్న క్షేత్రం శనివారం భక్తులతో పోటెత్తింది. శ్రీవారికి పీత్రికరమైన రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. తెల్లవారు జాము నుంచే భక్తుల రాక మొదలవడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ఆలయ తూర్పురాజగోపుర ప్రాంతంతో పాటు, అనివేటి మండపం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూలైన్లు, ప్రసాదం, టికెట్ కౌంటర్లు, కేశఖండనశాల ఇతర విభాగాలు భక్తులతో కిటకిటలాడాయి.

శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి


జస్టిస్ వెంకట రమణకు శ్రీవారి మెమెంటో అందజేస్తున్న ఆలయ ఏఈఓ దుర్గారావు

ద్వారకాతిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయాన్ని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.వెంకటరమణ శనివారం రాత్రి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ముందుగా దేవస్థానం అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో అర్చకులు, పండితులు ఆయనకు శ్రీవారి శేషవస్త్రాన్ని కప్పి, వేద ఆశీర్వచనాన్ని పలుకగా, ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు స్వామివారి మెమెంటో, ప్రసాదాలను అందజేశారు.

75 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

కామవరపుకోట: తడికలపూడిలోని ఓ వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 75 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా విజిలెన్స్ ఎస్పీ కరణం కుమార్‌కు అందిన ముందస్తు సమాచారం మేరకు విజిలెన్స్ ఎస్సై సీహెచ్ రంజిత్ తన సిబ్బందితో శనివారం తడికలపూడిలోని కల్లూరి రాజా ఇంటి గోడౌన్‌పై దాడి చేయగా 75 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కల్లూరు రాజాపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రంజిత్ తెలిపారు. ఈ దాడుల్లో కామవరపుకోట మండల సివిల్ సప్లయిస్ అధికారి మహమవుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

రికవరీ ఆఫీసర్ వారి కార్యాలయం

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020
ఫోన్ నెం.0891-2957045. ఇ-మెయిల్: ro2.drtvpatnam@gmail.com

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్-కమ్-ఇ-వేలం అమ్మకపు నోటీసు

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క 2వ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)

ఆర్.పి./72/2018లో ఒ.ఎ./393/2016

1. ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ ... [illegible] ... 390/2016 ... 1993 ... 19(22) ... డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం ... 22-01-2018న ... [illegible]

2. రికవరీ సర్టిఫికేట్‌లో ... రూ॥ 1,06,66,069.00 ... ఆర్.పి.నెం.72/2018 ... [illegible]

(CD 1) శ్రీ ప్రమోద్ దాస్ ... నెం. 188/3, ... హైదరాబాద్ ... [illegible]
(CD 2) శ్రీ వేటుకూరి సురేష్ రాజా, తండ్రి రామరాజు, డోర్ నెం. 5-76, ... పశ్చిమ గోదావరి జిల్లా.
(CD 3) శ్రీ ... తండ్రి పెద అప్పలస్వామి, ... 2-23, ... పశ్చిమ గోదావరి.
(CD 4) శ్రీ ... మోహనరావు తండ్రి రాములు, డి.నెం. 20-105/1 B, ... పశ్చిమ గోదావరి
(CD 5) శ్రీ ... తండ్రి పురుషోత్తమ్, డి.నెం.24-18-27/1, ... భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా.

3. ... రూ॥ 2,99,22,532.00 (తేది. 31-12-2022 ...) తేది.31-12-2022 ... [illegible]

4. ... https://www.bankeauctions.com ... [illegible]

బిడ్స్ స్వీకరించుటకు ఆఖరి తేది : 09-11-2023 (సా॥ 4.00 గం॥లకు), వేలం తేది : 13-11-2023

షెడ్యూలు & ఐటమ్ నెం.	ఆస్తి యొక్క విస్తీర్ణం & ప్లాట్ నెం.	రిజర్వుడు ధర రూ॥	ధరావతు రూ॥	బిడ్ పెంపుదల రూ॥	వేలం సమయం*
షెడ్యూలు -బి యొక్క ఐటమ్ నెం.1	ప్లాట్ నెం. 403 నుండి 409 వరకు 1400 చ॥గ॥లు మరియు ప్లాట్ నెం. 410లో 192 చ॥గ॥లు మొత్తం 1593 చ॥గ॥లు	45,87,800/-	4,58,780/-	50,000/-	ఉదయం 11.00 గం॥ల నుండి మధ్యాహ్నం 12.00 గం॥ల వరకు
షెడ్యూలు -బి యొక్క ఐటమ్ నెం.2	ప్లాట్ నెంబర్లు 1,2, 411 నుండి 417 వరకు 2181 చ॥గ॥లు	62,81,300/-	6,28,130/-	50,000/-	
షెడ్యూలు -బి యొక్క ఐటమ్ నెం.3	ప్లాట్ నెంబర్లు 313 నుండి 322, 342 నుండి 351 వరకు 4266 చ॥గ॥లు	1,22,86,000/-	12,28,600/-	1,00,000/-	
షెడ్యూలు -సి యొక్క ఐటమ్ నెం.1	533.32 చ॥గ॥లు (ప్లాట్ నెం. 189/సి, 190/సి)	57,59,800/-	5,75,980/-	50,000/-	
షెడ్యూలు -సి యొక్క ఐటమ్ నెం.2	266.66 చ॥గ॥లు (ప్లాట్ నెం. 192/సి)	28,79,900/-	2,87,990/-	25,000/-	
షెడ్యూలు -సి యొక్క ఐటమ్ నెం.3	266.66 చ॥గ॥లు (ప్లాట్ నెం. 259/సి)	28,79,900/-	2,87,990/-	25,000/-	
షెడ్యూలు -సి యొక్క ఐటమ్ నెం.4	ప్లాట్ నెంబర్లు 262 నుండి 266, 263 నుండి 267 లో 2666.66 చ॥గ॥లు	2,87,99,900/-	28,79,990/-	1,00,000/-	
షెడ్యూలు -డి యొక్క ఐటమ్ నెం.1	1210 చ॥గ॥లు లేదా ఎకరా 0-10 సెంట్లు (దస్తావేజు నెం. 213/2010)	7,62,300/-	76,230/-	10,000/-	
షెడ్యూలు -డి యొక్క ఐటమ్ నెం.2	1210 చ॥గ॥లు లేదా ఎకరా 0-10 సెంట్లు (దస్తావేజు నెం. 214/2010)	7,62,300/-	76,230/-	10,000/-	
షెడ్యూలు -డి యొక్క ఐటమ్ నెం.3	1210 చ॥గ॥లు లేదా ఎకరా 0-10 సెంట్లు (దస్తావేజు నెం. 215/2010)	7,62,300/-	76,230/-	10,000/-	
షెడ్యూలు -డి యొక్క ఐటమ్ నెం.4	1210 చ॥గ॥లు లేదా ఎకరా 0-10 సెంట్లు (దస్తావేజు నెం. 216/2010)	7,62,300/-	76,230/-	10,000/-	

* ఇ-వేలం సమయం : ప్రతిసారి 5 నిముషాలు ఆటో ఎక్స్‌టెన్షన్ విధానంలో ... [illegible] ... వేలం సమయం 5 నిముషాలు పొడిగించబడుతుంది.

5. ... https://www.bankeauctions.com ... ఇ-వేలం యొక్క సర్వీస్ ప్రొవైడర్ వివరములు : M/s. C1 India Pvt. Ltd. ... ఫోన్ నెం. 9948182222, ఇ-మెయిల్ ఐడి : andhra@c1india.com

6. ... https://www.bankeauctions.com ... [illegible]

7. ... RTGS/NEFT/Funds ... అకౌంట్ నెం. 0934491501002б, ... ఐడిబిఐ బ్యాంక్, ... IFSC కోడ్ IBKL0000094 ... 10-11-2023 సా॥ 04.00 ... [illegible]

8. ... శ్రీ విజయ్‌కుమార్ ... నెం.8097001972, ఇ-మెయిల్ : v.vijaykumar@idbi.co.in ... [illegible]

ఎ) ... FIR నెం.RC 02 (A) of 2018 ప్రకారం CBI ACB విశాఖపట్నం ... [illegible]

బి) CBI, ACB విశాఖపట్నం ... 26-04-2021 & 06-07-2021 ... CBI ... [illegible]

సి) ... 08-06-2015 ... [illegible]

డి) FIR నెం.RC 02 (A) of 2018 ... CBI ... [illegible]

ఆస్తి యొక్క వివరములు : షెడ్యూలు-బి : ఐటమ్ నెం. 1 : 2వ ప్రతివాది శ్రీ వేటుకూరి సురేష్‌రాజా గారికి చెందిన ఆస్తి దస్తావేజు నెం. 2053/2011, ... 707, 708, 710, 711, 712, 736 మరియు 737, ... 403, 404, 405, 406, 407, 408, 409 మరియు 410 ... 1593 ... 1331.7 ... 403 నుండి 409 వరకు 1400 చ॥గ॥లు, ప్లాట్ నెంబరు 410 లో 193 ... 411, 412, 413, 414, 415, 416, 417 & 418, ... 402. [illegible]

ఐటమ్ నెం. 2 : 2వ ప్రతివాది శ్రీ వేటుకూరి సురేష్‌రాజా గారికి చెందిన ఆస్తి దస్తావేజు నెం. 2055/2011, ... 707, 708, 710, 711, 712, 736 మరియు 737, ... 1,2, 411, 412, 413, 414, 415, 416 మరియు 417 ... 2181 ... 1823.3 ... [illegible]

ఐటమ్ నెం. 3 : 2వ ప్రతివాది శ్రీ వేటుకూరి సురేష్‌రాజా గారికి చెందిన ఆస్తి దస్తావేజు నెం. 2056/2011, ... 313, 314, 315, 316, 317, 318, 319, 320, 321, 322, 342, 343, 344, 345, 346, 347, 348, 349, 350 ... [illegible]

షెడ్యూలు - సి : ... 10760/2010, ... 189, 190, 192, 259, 262, 263, 264, 265, 266, 267 ... [illegible]

షెడ్యూలు - డి : 4వ ప్రతివాది ... దస్తావేజు నెం. 213/2010, ... 193/2 ... [illegible]

4వ ప్రతివాది ... దస్తావేజు నెం. 214/2010, ... 193/2 ... [illegible]

4వ ప్రతివాది ... దస్తావేజు నెం. 215/2010, ... 193/2 ... [illegible]

4వ ప్రతివాది ... దస్తావేజు నెం. 216/2010, ... 193/2 ... [illegible]

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 21 సెప్టెంబర్, 2023న జారీచేయడమైనది.)

(డి.ఎస్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు)
రికవరీ అధికారి-II, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

క్లుప్తంగా

విద్యార్థులకు బస్‌పాసుల పంపిణీ



తూర్పువిప్పర్రులో విద్యార్థులకు బస్‌పాసులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఇరగవరం: మండలంలోని తూర్పువిప్పర్రు గ్రామంలో శనివారం 90 మంది విద్యార్థులకు సర్పంచ్ తమ్మిశెట్టి సత్యనారాయణ ఆర్థిక సహాయంతో ఉచిత బస్ పాస్‌లు పంపిణీ చేయడం జరిగిందని తణుకు ఆర్‌టీసీ డిపో మేనేజర్ పీఎస్‌వి సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో పాటు దాతలు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని ఉషశ్రీ, కొప్పినీడి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

కోర్టు కాంప్లెక్స్‌లో ఉచిత వైద్య శిబిరం



ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్‌బాబు

తాడేపల్లిగూడెం (టీఓసీ): స్థానిక కోర్టు కాంప్లెక్స్‌లో శనివారం సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్ బాబు సమక్షంలో ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరం జరిగింది. న్యాయవాదులు, గుమస్తాలు, కోర్టు సిబ్బంది, కక్షిదారులకు వైద్య పరీక్షలు జరిగాయి. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సూర్య కిరణ్ శ్రీ, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఈ.అన్నామణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొవ్వూరి అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న భూసర్వేను సద్వినియోగం చేసుకోవాలి



గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ శేషగిరిరావు

పెంటపాడు: రైతులు, ప్రజల కోసం సమగ్రంగా జరుగుతున్న జగనన్న శాశ్వత భూహక్కు, భూసర్వే ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జీవీ శేషగిరిరావు, మండల గృహసారథుల కన్వీనర్ మైలవరపు పెదబాబులు పేర్కొన్నారు. మండల తహసీల్దార్ జీవీ శేషగిరిరావు ఆధ్వర్యంలో సర్వేయర్లు, వీఆర్వోలు, సిబ్బందితో కలిసి మౌంజీపాడు సచివాలయం వద్ద శనివారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక సర్వే చేసి రైతుల సమస్యలను పరిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో డీటీలు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ మైలవరపు స్వర్ణలత, ఆర్ఐ కనకదుర్గ, గ్రామాల వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాలకోడేరు: మోగల్లు 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం ఆదివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ పీఆర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. పాలకోడేరు, మోగల్లు, కోరుకొల్లు, కుముదవల్లి, యండగండి, ఉణుదుర్రు గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థినులకు అవగాహన

పాలకోడేరు: మారుతున్న సమాజంలో నేరాలు కూడా కొత్తకొత్త రూపాల్లో చేస్తున్నారని, ఎప్పటికప్పుడు వాటి గురించి తెలుసుకోవడం ద్వారా అప్డేట్ అవ్వాలని పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు పేర్కొన్నారు. పాలకోడేరులోని జూనియర్, కళాశాల, హైస్కూల్ విద్యార్థినులకు శనివారం పలు జాగ్రత్తలను వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తేడా తెలుసుకోవాలని, ఎవరైనా దురుద్దేశంతో చేయి వేస్తే వారి పట్ల అప్రమత్తంగా ఉండి కుటుంబ సభ్యులకు గాని, పోలీసులకు గాని తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలను తగ్గించాలి

సాక్షి, భీమవరం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన విద్యుత్‌చార్జీలను ఉపసంహరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం డిమాండ్ చేశారు. శనివారం భీమవరంలో నిర్వహించిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలకు పేరుతో తీసుకొచ్చిన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని మండిపడ్డారు. పార్టీ పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు, ఎం.వైకుంఠరావు, సీహెచ్ వెంకటేశ్వరరావు, డి.నాగేశ్వరరావు, బి.చైతన్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి సురక్ష

పెంటపాడు: రాష్ట్ర ప్రజలందరూ పూర్తి ఆరోగ్యంతో ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టాలరని ఎంపీపీ దాసరి హైమావతి పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం జట్లపాలెం ఎంపీయుపీ పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉచిత వైద్యసేవలు చేయిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలన్నారు. పార్టీ అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాల ద్వారా ప్రజలకు మంచి వైద్యం అందుతోందన్నారు. ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల వ్యవసాయసలహామండలి అధ్యక్షుడు కట్టుబోయిన కృష్ణప్రసాద్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వల్ల ప్రతి పేదవానికి ఉచిత వైద్యం అందించడం శుభపరిణామన్నారు. ఈ శిబిరంలో పార్టీ మండల గౌరవ అధ్యక్షుడు గుండుమోగుల సాంబయ్య, సర్పంచ్ ఖండవల్లి మణిరాజు, కుదుళ్ల బాస్కరరావు, మీసాల మోషేస్, గ్రామ కార్యదర్శి రామకృష్ణ, విశ్రాంత ఉపాధ్యాయులు కట్టుబోయిన నాగేశ్వరరావు, రావి దుర్గారావు, గుమ్మళ్ల రత్నరాజు తదతరులతో పాటు, ఏంపీహెచ్‌ఈవో సత్యనారాయణ, ఎం. సాయిబాబా, ముదునూరు వైద్యాధికారిణి డాక్టర్ వి. పూజిత, పెంటపాడు వైద్యాధికారి వి. మౌనిక, ప్రత్యేక వైద్యులు ట్రినిటీ ఆసుపత్రి డాక్టర్ విజయ్‌కుమార్, స్త్రీల వ్యాధుల నిపుణులు షేక్ మున్నీసాబేగం, కంటి డాక్టర్ రాజేంద్రప్రసాద్, ముదునూరు, పెంటపాడు పీహెచ్‌సీలకు చెందిన వైద్యసిబ్బంది, మెర్సీ, జయప్రద, నాగమణి, ఏఎన్‌ఎంలు, ఆశకార్యకర్తలతో పాటు, తహసీల్దార్ జీవీ శేషగిరిరావు, ఎంపీడీవో సీహెచ్. బాలాజీ, గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సుజాత, జీజీబీ విజయలక్ష్మి, దుర్గాభవాని, పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

తాడేపల్లిగూడెం రూరల్: ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉంటూనే మనిషి ఏదైనా సాధించగలడని జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు అన్నారు. శనివారం మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండటం అత్యవసరమని గ్రహించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి అటువంటి వారికి ఇంటి పరిసర ప్రాంతాల్లోనే వైద్యం అందించే జగనన్న సురక్ష కార్యక్రమం అన్నారు. అనంతరం 300 మందికి వైద్యులు శ్రీహర్ష, సింధూ, శ్వేతశ్రీ, స్నేహిత వైద్య పరీక్షలు చేసి, మందులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ములగాల సూర్యారావు, మండల సచివాలయాల కన్వీనర్ ముప్పిడి సంపత్‌కుమార్, సచివాలయ కార్యదర్శి వి.బాలకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకుడు ములకాల రాంబాబు, ఐసీడీఎస్, ఏఎన్‌ఎంలు, ఆశలు, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

తణుకు టౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా పేదలకు ఉచిత వైద్య సహాయం అందజేస్తున్నారని ఎంపీడీవో కే కిరణ్‌కుమార్ చెప్పారు. శనివారం తణుకు రూరల్ మండలం కోనాల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పిల్లలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించిన సూచనలు ఇచ్చారు. బరువు తక్కువ పిల్లల ఆరోగ్యం, పోషకాహారం గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ పీ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ మల్లిపూడి చిన్నయ్య, వేల్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, వైద్య సిబ్బంది, వలంటీర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష సంపూర్ణ ఆరోగ్యం

ఇరగవరం: జగనన్న ఆరోగ్య సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం చేకురుతుందని జిల్లా డ్వామా పీడీ రాజేశ్వరరావు అన్నారు. శనివారం ఇరగవరం మండలంలోని రేలంగి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యమంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేబ్రోలు స్వరాజ్యం , ఎంపీటీసీలు దాసిరెడ్డి మహాలక్ష్మీ, మెట్ల కిరణ్మయి, డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, ఎంపీడీవో ఎ శ్రీనివాస్, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పెంటపాడు: జట్లపాలెం ఎంపీయుపీ స్కూల్ వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ దాసరి హైమావతి



రేలంగి: జగనన్న ఆరోగ్య సురక్షలో కార్యక్రమంలో మాట్లాడుతున్న డ్వామా పీడీ రాజేశ్వరరావు



తాడేపల్లిగూడెం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శిస్తున్న జెడ్పీటీసీ ఆంజనేయులు



తణుకుటౌన్: కోనాలలో సురక్ష శిబిరంలో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



పెంటపాడు: రోగులకు మందులు అందిస్తున్న వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు కృష్ణప్రసాద్

కార్మికుల సంఖ్య పెంచాలని వినతి



తణుకులో వినతిపత్రాన్ని అందజేస్తున్న కోనాల భీమారావు

తణుకు: తణుకులోని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి స్థాయికి అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ తణుకు శాఖ అధ్యక్షుడు కోనాల భీమారావు కోరారు. శనివారం తణుకులోని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.అరుణకు వినతి పత్రాన్ని అందజేసిన భీమారావు మాట్లాడారు. 40 పడకలుగా ఉన్న తణుకు ఏరియా ఆసుపత్రిని 150 పడకలుగా పెంచుతూ జిల్లా ఆసుపత్రిగా వర్గోన్నతి చేయడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా అనేక నూతన భవనాలు నిర్మించినప్పటికీ ఆసుపత్రి స్థాయికి అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులను నియమించలేదన్నారు. తక్షణమే 120 మంది కార్మికులను నియమించి పనిభారం తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వి.సూరమ్మ, టి.భారతి, పి.రేణుక, ఎం.బేబీ, వెంకటరత్నం, డి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్పీ పెద్దిరాజుకు సత్కారం

పాలకోడేరు: మండలంలోని బంటుమిల్లి గ్రామానికి చెందిన సీబీఐ ఏఎస్పీ బండి పెద్దిరాజును స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శనివారం శృంగవృక్షం గ్రామ ఆర్యవైశ్య సంఘం అత్యం సూర్య ప్రకాష్‌రావు అధ్యక్షతన ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బహుజన కులాల నాయకులు చింతపల్లి గురుప్రసాద్ మాట్లాడుతూ కానిస్టేబుల్ స్థాయి నుంచి అడిషనల్ ఎస్పీ స్థాయికి ఎదిగిన పెద్దిరాజును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఓర్పు, కృషి, పట్టుదల కలిగిన వారు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు. పెద్దిరాజు ఉన్నత స్థాయికి ఎదిగినా మూలాలు మర్చిపోకుండా స్వగ్రామం బంటుమిల్లిలో విద్యా ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. గ్రామాభివద్ధి కమిటీ అధ్యక్షుడు గులిపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సోము రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని ఎల్‌వీఎన్ పురంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ. 20 లక్షలతో నిర్మించి 5 ఇంటర్నల్ సీసీ రోడ్లను శనివారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకోవడంతో పాటు క్షేత్ర స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, ఏఎమ్‌సీ మాజీ ,ఛైర్మన్ తిరుమాని ఏడుకొండలు, తహసీల్దార్ వై. రవికుమార్, ఎంపీడీవో కె. వెంకటలక్ష్మి, పంచాయతీ రాజ్ శాఖ డీఈ స్వామి నాయుడు, సర్పంచ్ కేతా నాగబాబు, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

రోగి వైద్యానికి ఆర్థిక సహాయం

పాలకొల్లు అర్బన్: యలమంచిలి మండలం దొడ్డిపట్ల గ్రామానికి చెందిన నిరుపేద మత్స్యకారుడు కొప్పాడి నాగేశ్వరరావు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.40 వేలు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అందజేశారు. నాగేశ్వరరావు 20 ఏళ్ల కిత్రం సైకిల్ మీద నుంచి పడిపోయి కుడి దవడ ఎముక ఇరిగిపోయింది. ఇటీవల అతని రాజమండ్రి జీఎస్ఎల్ ఆసుపత్రిలో సంప్రదించగా రూ.1.20 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. దీంతో రోగి నాగేశ్వరరావు గుడాల గోపిని సంప్రదించారు. దీంతో ఆయన స్పందించి రూ.40వేలకు శస్త్ర చికిత్స జరిగేలా రాజమండ్రి జీఎస్ఎల్ ఆసుపత్రి వైద్యులను ఒప్పించారు. ఈ సహాయాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు గాదిరాజు ఈశ్వరరాజు (గణపవరం) రూ.10వేలు, గుడాల గోపి రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ
- పడమరవిప్పర్రులో గడపగడపకు మన ప్రభుత్వం

పెంటపాడు: జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం రాత్రి పడమరవిప్పర్రు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో చంద్రబాబు అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇష్టానుసారంగా దోపిడీ చేశారన్నారు. టీడీపీ శ్రేణులు న్యాయస్థానాన్ని, కోర్టులను కూడా గౌరవించకుండా వీధి రౌడీల్లా ప్రవర్తించడం అవివేకమన్నారు. దానికి వంతపాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ తనను నమ్ముకున్న అభిమానులను, కాపులను నట్టేట ముంచి చంద్రబాబుకు వత్తాసు పలుకుతున్నాడన్నారు. చంద్రబాబు చెప్పింది చేస్తూ ప్యాకేజ్ స్టార్‌గా మిగిలిపోయాడన్నారు. టీడీపీ, జనసేన పార్టీలకు అధికారం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. విప్పర్రు గ్రామంలో జగనన్న వల్లే కాపులకు అత్యధికంగా కాపునేస్తం పథకం వర్తించిందన్నారు. అవినీతికి అస్కారం లేకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిస్తున్నారని కొనియాడారు. ఇప్పటికైనా పవన్‌కల్యాణ్ చంద్రబాబుకు వత్తాసు పలకడం మానుకోవాలన్నారు. కృష్ణాజిల్లాలో పవన్ కల్యాణ్ సమావేశాలకు జనం రాకపోవడమే దానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బోణం వీరయ్య, విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామివారి దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు కోసూరి వెంకట్రాజు, మాజీ ఎమ్మెల్యే పసల కనకసుందర్రావు, సర్పంచ్ తెంటు జయలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు కళిరెడ్డి నాగేశ్వరరావు (అబ్బాయి), ఎంపీటీసీ సభ్యురాలు యండ సరస్వతి, పార్టీ నాయకులు పసల చంటి, మాజీ సర్పంచ్ దోకల నాగేశ్వరరావు, కోసూరి సుబ్బరాజు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపదరావు కృష్ణారావు, సగర్ల కార్పొరేషన్ డైరెక్టర్ కర్నాటి కన్నయ్య, యండ అప్పారావు, ఇందుకూరి సత్తిరాజు, నంగిరెడ్డి రామకృష్ణ, సీహెచ్ శ్యాం, గణసల నాగరాజు, గొర్రిపాటి సత్యనారాయణ, ఎంపీపీ దాసరి హైమావతి, ముప్పిడి సంపత్‌కుమార్, కైగాల శ్రీనివాస్, గుండుమోగుల సాంబయ్య, కట్టుబోయిన కృష్ణప్రసాద్, పలు గ్రామాల పార్టీ నాయకులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



విప్పర్రు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు

పేదల జీవితాలు మెరుగుపర్చేలా సంక్షేమ పథకాలు

జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు

తాడేపల్లిగూడెం రూరల్: పేదల జీవితాలు మెరుగుపర్చేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్యసమావేశం ఎంపీపీ పొనుకుమాటి శేషులత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధే నినాదంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఈ నెల 15, 16వ తేదిల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్టు తెలిపారు. జిల్లాలోనే తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందన్నారు. ఇందుకు సీఎం, ఉప ముఖ్యమంత్రి కృషికి అభినందనలు తెలిపారు. అనంతరం వివిధ శాఖల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా హౌసింగ్, రెవెన్యూ, హెల్త్, ఎస్ఈబీ, వ్యవసాయ శాఖలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. వ్యవసాయ శాఖ అంశంపై మండల వ్యవసాయాధికారి ఆర్ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ స్వర్ణ, సంపత్ స్వర్ణ రకం వరి వంగడాలు వచ్చే నెల నుంచి కోతలు ప్రారంభమవుతాయన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. గతంతో పోల్చుకుంటే వంద రూపాయలు అధనంగా 75 కిలోల బస్తాపై వస్తుందన్నారు. 75 కిలోల బస్తా ప్రస్తుతం రూ.1630లుగా ధర లభిస్తుందన్నారు. రైతుకు ఈ ధర అనుకూలంగా ఉంటుంద్నారు. అయితే, ఆర్బీకేల్లో టార్పాలిన్‌లు, వెయింగ్ మెషిన్లు సిద్ధంగా ఉంచాలన్నారు. రైతులు ఈకేవైసీని పూర్తి చేసుకోవాలన్నారు. లేకుంటే ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు తప్పవన్నారు. పీఎం కిసాన్ వంటి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. గృహ నిర్మాణ శాఖ అంశంపై డీఈ కేవీవీఎస్.ప్రసాద్ మాట్లాడుతూ కొత్తగా మండలానికి 882 కొత్త ఇళ్లు, జగనన్న కాలనీల్లో 600 సోక్ పిట్లు మంజూరయ్యాయన్నారు. 45 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారన్నారు. అలాగే మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.12వేలు మంజూరు చేయడం జరిగిందన్నారు. వీరంపాలెం, పెదతాడేపల్లి, జగన్నాథపురం తదితర గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.4లక్షలు చొప్పున మంజూరైనట్లు తెలిపారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) అంశంపై సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ గంజాయి, ఇతర రాష్ట్రాల నుంచి మద్యం అక్రమ రవాణా, మద్యం బెల్ట్ షాపులను మండలంలో నియంత్రించినట్లు తెలిపారు. రెవెన్యూ అంశంపై డిప్యూటీ తహసీల్దార్ కే.అనూరాధ మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ జరుగుతుందన్నారు. ఇంటింటికీ తిరిగి సర్వే చేసి, మృతి చెందిన ఓటర్లను తొలగించడం, కొత్త ఓటర్ల నమోదు, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు జరుగుతున్నాయన్నారు. కొత్తగా మండలంలో 954 రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. 2500 ఇంటి స్థలాలకు గాను 600 స్థలాలపై కోర్టు కేసులు ఉన్నాయని, రెండు నెలల్లో పరిష్కారమవుతాయన్నారు. జగనన్న భూసర్వే కార్యక్రమం మూడు గ్రామాల్లో పూర్తయిందన్నారు. మిగిలిన గ్రామాల్లో వివిధ దశల్లో సర్వే ఉందని, వచ్చే నెలాఖరు నాటికి పూర్తి చేస్తామన్నారు. విద్యాశాఖ అంశంపై ఎంఈవో పీఎంకే.జ్యోతి మాట్లాడుతూ పాఠశాలలకు వంద మీటర్ల దూరంగా ఉన్న బడ్డీ కొట్టుల్లో సిగరెట్లు, మాదక ద్రవ్యాలు, ఖైనీ, గుట్కా వంటి ప్యాకెట్లు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కోరారు. మూడు నుంచి 18 ఏళ్ల లోపు వారంతా పాఠశాలల్లో ఉండాలని ప్రభుత్వం నిబంధన ఉందన్నారు. ఆరోగ్య శాఖ అంశంపై మాధవరం పీహెచ్‌సీ వైద్యాధికారి వీరవెంకటేష్ తీరుపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు స్పందిస్తూ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సానుకూలంగా సమాధానాలివ్వాలని సూచించారు. వైస్ ఎంపీపీలు కట్టా రంగబాబు, సూర్పని రామకృష్ణ, ఎంపీడీవో ఎం.విశ్వనాథ్, రూరల్ ఎస్సై బి.రాజు, హౌసింగ్ ఏఈ వైవి.వెంకట్రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఆర్.శ్రీనివాస్, ఏపీవో ఎ.రత్నం, ఎంపీడీవో కార్యాలయ ఏవో ఆర్.సుజాత, ఏపీఎం జీవీకేడీఎం.లక్ష్మి, ఎలక్ట్రికల్ ఏఈ అల్లు రామకృష్ణ, వెటర్నరి, సర్పంచ్‌లు, ఎమ్పీటీసీలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు

పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవనం

సాక్షి, భీమవరం: విద్యార్థులు మంచి పౌష్టికాహారాన్ని తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారని గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ డి.విజయ అన్నారు. భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంటల్ సెల్ శనివారం నిర్వహించిన ఉమెన్ హెల్త్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ మాట్లాడుతూ చాలా మంది విద్యార్థులు వివిధ కారణాలతో సరైన పోషకాహారం తీసుకోకపోవడం వల్ల శరీరంలో రక్తం శాతం తగ్గి వివిధ రకాల వ్యాధులకు గురవుతారన్నారు. మహిళలకు సాధారణ స్థాయిలో రక్తం లేకపోతే వ్యాధులు వెంటాడుతాయని ఆమె హెచ్చరించారు. కళాశాల డైరెక్టర్ ఎం జగపతిరాజు, ప్రిన్సిపల్ కెవి మురళీకృష్ణమరాజు తదితరులు డాక్టర్ విజయను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షుడు సాగి విఠల్‌రంగరాజు, పగిడిపాటి భువనేశ్వరి, జి శశికళ, జి శ్రీ బాల, బిహెచ్ రేవతి ,జి శ్రీసత్య తదితరులు పాల్గొన్నారు.

అన్నసమారాధనలు

ఆకివీడు: వినాయక చవితి ఉత్సవాల ముగింపులో భాగంగా శనివారం స్థానికంగా పలు చోట్ల భారీ అఖండ అన్న సమారాధనలు నిర్వహించారు. స్థానిక సంతపేటలో అన్న సమారాధన కార్యక్రమాన్ని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహారాజు ప్రారంభించారు. పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద లక్ష్మీ గణపతి పూలు, పండ్ల వర్తక సంఘం ఆధ్వర్యంలో అఖండ అన్నసమారాధన జరిగింది. మాదివాడలోనూ, రజక పేటలో, దుంపగడప రోడ్డులోని పాలిమేర వద్ద అన్నసమారాధనలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రసాదం స్వీకరించారు.

బంగారయ్యకు సత్కారం

ఆకివీడు: వృద్ధుల సంక్షేమం కోసం గత 13 ఏళ్లుగా విశిష్ట సేవలందిస్తున్న స్థానిక సర్ ఆర్థర్ కాటన్ వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి బంగారయ్యను శుక్రవారం ఉమ్మడి జిల్లా ఏలూరులో సత్కరించినట్లు ఆయన శనివారం స్థానిక విలేకర్లకు తెలిపారు. ప్రపంచ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకుని సత్కారం, అవార్డును ప్రకటించారన్నారు. దాతల సహకారంతో 11 వేల మంది వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేయించానని, ఈ సందర్భంగా సత్కరించినట్లు ఆయన తెలిపారు.

ఆక్వా రైతులను ఆదుకోవాలి

ఆకివీడు: ఆక్వా రంగం ఆర్థిక ఒడిదుడుకుల్లో ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరామ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కె.తవిటినాయుడు అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో మేత ధరలు పెరిగిపోయాయని, మరొపక్క రొయ్యల ధరలు పడిపోవడంతో రైతులు కుదేలవుతున్నారన్నారు. సతమతమవుతోన్న ఆక్వా రంగాన్ని గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం జోక్యం చేసుకోవాలన్నారు.